RNI NO.TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 129 సోమవారం మార్చి 3 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
7382966665
7382566600



# మైనింగ్ బకాసురుల నుండి మా గ్రామాన్ని కాపాడండి...?



- ◆బ్లాస్టింగ్ పెట్టడంతో బోర్లలో నీళ్లు రావడం లేద రైతు ఆవేదన
- ◆ మైనింగ్ బకాసురుల నుండి మా గ్రామాన్ని కాపాడండి.....
- ◆పాతాళానికి తవ్వేస్తున్న మైనింగ్ మాఫియా
- ◆అక్రమార్కులకు వరంగా పరిమితి మించి బ్లాస్టింగ్ చేయడం
- ◆అక్రమ మాఫియా మళ్లీ పడగ విప్పింది
- ◆గత ప్రభుత్వ కంటే ఈ ప్రభుత్వం చాలా డేంజర్



మనప్రజాప్రతినిధి//రేణిగుంట: వడమాల పేట మండలం తిరుమణ్యం గ్రామం ఖనిజ సంపద పుష్కలంగా లభిస్తుంది. అదే అక్రమార్కులకు వరంగా మారింది. పరిమితి మించి బ్లాస్టింగ్ చేయడం, స్టోన్ క్రషర్ వల్ల వచ్చే దుమ్ము ధూళి పచ్చని పంట పొలాల్లోకి వెళ్లి పంట పొలాలపై పడడం మొగ్గ దశలో, పూత దశలో నే వృద్ధి చెందక అలానే మాడిపోతున్నాయి. గ్రామంలో ఉన్న ప్రతి రైతు నష్టపోతున్నారు. బ్లాస్టింగ్ పెట్టడంతో బోర్లలో నీళ్లు రావడం లేదు కనిజ సంపదను అక్రమ మార్గాలలో ఖనిజ సంపాదన దోచేస్తున్నారు.గత వైసిపి ప్రభుత్వం లో వేలకోట్ల రూపాయలు ఖనిజ సంపదను దోచేశారు. ప్రభుత్వం మారితే పరిస్థితులు మారుతాయి అనుకుంటే అంతకుమించి వేరే లెవల్లో అక్రమ మాఫియా మళ్లీ పడగ విప్పింది. పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ క్రషర్ వల్ల గ్రామంలో త్రాగునీరుతో పాటు వ్యవసాయ పొలాలకు వర్షాధారం ద్వారా చెరువులకు వచ్చే నీరు కూడా రాకుండా పోతుందని తమ గ్రామం నాశనమైపోతాయని, మూగజీవాలు కూడా బ్రతికేది కష్టమైపోతుంది, ఈ అక్రమ క్రషర్ ను నిర్వహించేందుకు వీల్లేదని స్థానిక ఎమ్మెల్యే గతంలో ఈ క్రషర్ ను నిర్వహించబోమని మాట ఇచ్చి ఉన్నారు. కానీ ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఈటువైపు చూడలేదని, జిల్లా కలెక్టర్, ఆర్డీవోలు కూడా ఈ క్రషర్ కు అనుమతులు ఉన్నాయా, లేవా కూడా ప్రజలకు అర్థం కావడం లేదు. ప్రజలు పైనే తిరిగి కేసులు బనాయిస్తున్నారు. అని గ్రామ ప్రజలు వాపోతున్నారు. కావున డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, స్థానిక ఎమ్మెల్యే భాను ప్రకాష్ నాయుడు, జిల్లా అధికారులు చొరవచూపి గ్రామ ప్రజలు గ్రామాన్ని కాపాడుకోవాలని సంకల్పంతో ప్రజాప్రతినిధులను అధికారులను చేతులు జోడించి వేడుకుంటున్నారు. పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. పొలిటికల్ ఒత్తిలతో...పొలిటికల్ ఒత్తిలతో మైనింగ్ డిపార్ట్మెంట్లో కొంతమంది అధికారులు ఒత్తిళ్లకు తలోగ్గి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా వ్యవహరిస్తున్నారా..? ప్రజలకు అనునిత్యం సమస్యలతో వారి వారి శాఖల ఉన్నత అధికారులకు ప్రజలు అర్జీలు పెట్టుకొని మాకు న్యాయం చేయమని ప్రజలు కోరుతున్న అధికారులు మాత్రం న్యాయం చేయడం లేదు అని ప్రజలు వాపోతున్నారు. ఒకరు ఇద్దరు ప్రజా ప్రతినిధులతోనూ కీలక అధికారాలతో సత్స సంబంధాలు ఉన్నట్లు, మైనింగ్ డిపార్ట్మెంట్లో మరికొంతమంది పెద్దలు అండతో మైనింగ్ లీజును పెంచుకుంటూ.. లీజును రద్దు చేయలేమని ప్రభుత్వానికి ఆదాయ వనరులని కాబట్టి రద్దు చేయలేమని నిర్మహమాటంగా కొంతమంది అధికారులు వాపోతున్నారు ... మరి ప్రజల శ్రేయస్సు కోసం లీజు రద్దు చేస్తారా లేదా అనేది వేచి చూడాలి.




